క్లుప్తంగా

గణేశుడి ఆశీస్సులు ఉండాలి



జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటటౌన్‌ : వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలను జరుపుకోవాలని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌ అన్నారు. మంగళవారం ఆయన ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి విఘ్నాలు కలుగకుండా తెలంగాణ సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

పోలీస్‌ కుటుంబాలకు బాసటగా భద్రత స్కీమ్‌



చెక్కు అందజేస్తున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేటటౌన్‌ : పోలీస్‌ సిబ్బంది కుటుంబాలకు పోలీస్‌ భద్రత స్కీమ్‌ బాసటగా ఉంటుందని ఎస్పీ కె.నరసింహ అన్నారు. తిరుమలగిరి పోలీస్‌ స్టేషన్‌లో హెడ్‌ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రమేష్‌ రాథోడ్‌ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబానికి మంగళవారం పోలీసు భద్రత స్కీం కింద నగదు చెక్కును అందజేశారు. పోలీసు శాఖలో పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబాలను పోలీసు శాఖ ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షుడు రామచందర్‌, భరోసా సెంటర్‌ మహిళా ఎస్‌ఐ మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధిని దెబ్బతీసేలా నూతన మద్యం పాలసీ

సూర్యాపేట : నూతన మద్యం పాలసీ గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా ఉందని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుణగంటి కృష్ణ అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం పాలసీ లిక్కర్‌ కంపెనీలకు, బడా వ్యాపారులకు లాభం చేకూర్చేలా ఉందని అన్నారు. కార్యక్రమంలో బొమ్మగాని మారయ్య, వేముల కుమార్‌, గునగంటి సైదులు, ఎలుగూరి లచ్చయ్య, చిత్తలూరి సైదులు, గునగంటి సతీష్‌, కొణతం రవి పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు



మాట్లాడుతున్న సర్వోత్తమ్‌రెడ్డి

చివ్వెంల : అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్‌, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సవీందర్‌కు సన్మానం

సూర్యాపేట : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంత్రి ఉత్తమ్‌ చేతులమీదుగా అవార్డు అందుకున్న పోక్సో కోర్టు పీపీ నాతి సవీందర్‌ కుమార్‌గౌడ్‌ను గౌడ ప్రొఫెషనల్స్‌ అండ్‌ అఫీషియల్స్‌ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గోపా జిల్లా కమిటీ అధ్యక్షుడు బూర రాములు గౌడ్‌, జిల్లా ప్రధాన కార్యదర్శి యరగాని లక్ష్మయ్యగౌడ్‌, సీనియర్‌ జర్నలిస్టులు అయితగాని రాంబాబు గౌడ్‌, భూపతి రాములు గౌడ్‌, తదితరులు పాల్గొన్నారు.



సవీందర్‌ను సన్మానిస్తున్న గోపా సభ్యులు

మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలి



సూర్యాపేట అర్బన్‌ : మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్‌ ప్రత్యేక అధికారి రాంబాబు



అర్వపల్లి : మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న, ఫౌండేషన్‌ చైర్‌ పర్సన్‌ బోయలపల్లి రేఖ

సూర్యాపేట అర్బన్‌ : వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలని అదనపు కలెక్టర్‌ డాక్టర్‌ పర్స రాంబాబు పిలుపునిచ్చారు. మున్సిపల్‌ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్‌ హనుమంతరెడ్డి, ఆర్డీఓ వేణుమాధవ్‌ రావు, జిల్లా ఎస్సీ కార్పొరేషన్‌ ఈడీ శ్రీనివాస్‌ నాయక్‌తో కలిసి ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ప్లాస్టర్‌ ఆఫ్‌ పారిస్‌ (పీఓపీ) విగ్రహాల వల్ల నీటి కాలుష్యం పెరిగి, జలచరాలకు ప్రమాదం కలుగుతుందని ఆయన వివరించారు. మట్టి విగ్రహాలు సహజంగా కరిగిపోవడం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తు తరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ ఈ చిన్న ప్రయత్నంలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. పాఠశాలల్లో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఈ కిరణ్‌ కుమార్‌, డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ సారగండ్ల శ్రీనివాస్‌, ఆర్వో కళ్యాణి, టీపీఓ సోమయ్య, మున్సిపల్‌, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ..

సూర్యాపేట : నవరాత్రి ఉత్సవాలలో మట్టి గణపతిని పూజించాలని పిల్లలమర్రి శివాలయాల కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్‌ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్‌ పరిధిలోని పిల్లలమర్రి ఎరకేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ, కాలుష్య నివారణ, విద్యా శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శరత్‌ చంద్ర, సైదులు, దేవాలయ చైర్మన్‌ గవ్వ వెంకట కృష్ణారెడ్డి, అర్చకులు సంతోష్‌శర్మ పాల్గొన్నారు.

అర్వపల్లి : మట్టి గణపతి విగ్రహాల ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని రేఖ చారిటబుల్‌ ఫౌండేషన్‌ అధ్యక్షురాలు, మహిళా కాంగ్రెస్‌ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోయలపల్లి రేఖ అన్నారు. మంగళవారం రేఖ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో సుమారు రూ. 2 లక్షల విలువ చేసే 15 అడుగుల ఎత్తైన 15 మట్టి విగ్రహాలను అడివెంలలో వివిధ గ్రామాల మండపాల నిర్వాహకులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్‌ డైరెక్టర్‌, మాజీ సర్పంచ్‌ మద్ది పద్మ, కొమ్మన బోయిన వెంకన్న, భాస్కర్‌, నాగరాజు, శ్రీరాములు, లతీఫ్‌, శేఖర్‌, తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

చివ్వెంల : మట్టి గణపతి విగ్రహాలతో పర్యావరణాన్ని కాపాడవచ్చని తిమ్మాపురం జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గిరి ప్రసాద్‌ అన్నారు. వినాయక చవితి సందర్భంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థులు చెరువు మట్టితో గణపతి విగ్రహాలను తయారు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుబీనా, జానీ షరీఫ్‌, ఏడు కొండలు, వీరస్వామి, కావ్య పాల్గొన్నారు.

ఘనంగా ఎకో ఫ్రెండ్లీ గణేష్‌ ఉత్సవాలు

పెన్‌పహాడ్‌ : మండలంలోని అనాజీపురం గ్రామంలోని పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో మంగళవారం ఈకో క్లబ్‌ ఆధ్వర్యంలో ఎకో ఫ్రెండ్లీ గణేష్‌ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్‌ కోడి లింగయ్య మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈకో క్లబ్‌ ఇన్‌ఛార్జ్‌ లక్ష్మీనారాయణ, క్రాంతికుమార్‌, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం వివిధ గ్రామాలకు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్‌ రామకృష్ణ, సీనియర్‌, జూనియర్‌ అసిస్టెంట్‌లు సీహెచ్‌. నర్సింహరాజు, కె.శిల్పిక, సిబ్బంది రాములు, ఉప్పలమ్మ పాల్గొన్నారు.



సూర్యాపేట : పిల్లలమర్రి ఆలయంలో విగ్రహాల పంపిణీ..



పెన్‌పహాడ్‌ : అనాజీపురం ఆదర్శ పాఠశాలలో మట్టి గణపతులతో విద్యార్థులు

అర్హులైన పేదలందరికీ రేషన్‌ కార్డులు



పీహెచ్‌సీలో వాటర్‌ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్‌

అర్వపల్లి : అర్హులందరికీ ప్రభుత్వం రేషన్‌ కార్డులు అందిస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం అర్వపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తన నిధుల నుంచి ఏర్పాటు చేసిన మంచినీటి ప్లాంట్‌ను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నియోజకవర్గానికి మొదటి దశలో 3,500 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. కాంగ్రెస్‌ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పనిచేసి అత్యధిక స్థానాలను గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, సామ అభిషేక్‌రెడ్డి, పీఏసీఎస్‌ చైర్మన్‌ కుంట్ల సురేందర్‌రెడ్డి, మార్కెట్‌ చైర్మన్‌ చామంతి, బోయలపల్లి రేఖ, వైద్యాధికారి డాక్టర్‌ నగేష్‌నాయక్‌, అధికారులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలు పవిత్రను సన్మానిస్తున్న ఎంఈఓ రవి, తదితరులు

పెన్‌పహాడ్‌ : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన మారం పవిత్రను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడారు. తనదైన శైలిలో సాంకేతికతను ఉపయోగించి విద్యార్థులకు వినూత్నరీతిలో విద్యాబోధన చేసినందుకు గాను ప్రభుత్వం గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అవార్డు గ్రహీత మారం పవిత్రను ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండల వైద్యాధికారి రాజేష్‌ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌ నిర్మూలన, మహిళల భద్రతపై అవగాహన



మాట్లాడుతున్న షీటీమ్‌ ఎస్‌ఐ నీలిమ

సూర్యాపేట : సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళల భద్రతకు సహకరించాలని షీటీమ్‌ ఎస్‌ఐ నీలిమ అన్నారు. మంగళవారం సూర్యాపేట మండల పరిధిలోని గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో షీటీమ్‌ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎస్పీ కె.నరసింహ ఆధ్వర్యంలో డ్రగ్స్‌, సైబర్‌ నేరాల నియంత్రణ, మహిళల భద్రతపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్‌ మోసలపై 1930 టోల్‌ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా డయల్‌ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ డి.శ్రీవాణి, వైస్‌ ప్రిన్సిపాల్‌ మౌనిక, బేటీ బచావో బేటీ పడావో ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్‌ చైతన్య, షీటీం హెడ్‌ కానిస్టేబుల్‌ రాజేందర్‌రెడ్డి, మహిళా హెడ్‌ కానిస్టేబుల్‌ కవిత, మహిళా కానిస్టేబుల్‌ ఉమామహేశ్వరి, కళాబృందం ఇన్‌చార్జ్‌ యల్లయ్య గోపయ్య, చారి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి



ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

సూర్యాపేటటౌన్‌ : ఎస్వీ డిగ్రీ కళాశాలలో చదివిన విద్యార్థులకు వెంటనే సర్టిఫికెట్‌లు ఇవ్వాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్‌ వర్మ అన్నారు. మంగళవారం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల ఎదుట విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కళాశాల యాజమాన్యం ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్‌ ఇస్తామని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. పలు ఎంట్రన్స్‌ పరీక్షలు రాసి కౌన్సిలింగ్‌కు హాజరుకావాల్సి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు పులుసు శ్రవణ్‌, గణేష్‌, నాగరాజు, మనీ, శివ, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

12 లోగా సీఎంఆర్‌ టార్గెట్‌ పూర్తిచేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్‌ తేజస్‌ నందలాల్‌ పవార్‌



చివ్వెంల : జి.తిరుమలగిరిలో ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్‌ తేజస్‌ నందలాల్‌ పవార్‌

- కలెక్టర్‌ తేజస్‌ నందలాల్‌ పవార్‌

భానుపురి : రైస్‌ మిల్లర్లు 2024–25 ఖరీఫ్‌ సీఎంఆర్‌ టార్గెట్‌ ను సెప్టెంబర్‌ 12 లోగా పూర్తి చేయాలని కలెక్టర్‌ తేజస్‌ నందలాల్‌ పవార్‌ సూచించారు. మంగళవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో 2024–25 సీఎంఆర్‌పై అదనపు కలెక్టర్‌ పి. రాంబాబు తో కలిసి పౌరసరఫరాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలో గా మిల్లర్లు సీఎంఆర్‌ పూర్తిచేసేలా డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్‌ఐలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌ బాబు, జిల్లా మేనేజర్‌ రాము, సహాయ పౌరసరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, ఏఎం బెనర్జీ, డీటీలు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి

ఈడబ్ల్యూ ఐడీసీ ద్వారా చేపట్టిన వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్‌ తేజస్‌ నందలాల్‌ పవార్‌ ఇంజనీరింగ్‌ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఈడబ్ల్యూ ఐడీసీ ద్వారా చేపట్టిన పలు నిర్మాణాల పనులపై మంగళవారం ఆయన తన చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. భవిత కేంద్రాలు, జూనియర్‌ కళాశాలలు, కేజీబీవీ లకు సంబంధించిన చిన్నచిన్న పనులన్నింటిని మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.

ఇబ్బందులు లేకుండా చూడాలి

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సూర్యాపేట పట్టణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని భానుపురి గణేష్‌ ఉత్సవ సమితి అధ్యక్షుడు అనంతుల కృపాకర్‌ అన్నారు. మంగళవారం కలెక్టర్‌ కార్యాలయంలో కలెక్టర్‌ తేజస్‌ నందలాల్‌ పవార్‌కు వినతిపత్రం అందించారు. ఉత్సవాల ప్రారంభం నుంచి శోభాయాత్ర, నిమజ్జనం వరకు జిల్లా వ్యాప్తంగా ముందస్తు ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భానుపురి గణేష్‌ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రంగరాజు రుక్మారావు, గౌరవ అధ్యక్షుడు, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు కారింగుల ఉపేందర్‌, ఆర్గనైజింగ్‌ సెక్రటరీ చల్లమల్ల నరసింహ పాల్గొన్నారు.

విద్యార్థుల భవితకు దిక్సూచి 'హ్యాపీలైఫ్‌'

విద్యార్థులకు, యువతకు దారి చూపే దిక్సూచి హ్యాపీ లైఫ్‌ పుస్తకం అని కలెక్టర్‌ తేజస్‌ నందలాల్‌ పవార్‌ అన్నారు. మంగళవారం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మైండ్‌ పవర్‌లో ప్రపంచ రికార్డు గ్రహీత టి.వేణుగోపాల్‌ రెడ్డి, ప్రముఖ రచయిత, జర్నలిస్ట్‌ విజయార్కె కలిసి రాసిన వ్యక్తిత్వ వికాస రచన 'హ్యాపీ లైఫ్‌.. మీ ఆనందం, మీ చేతుల్లో' ఇంగ్లిష్‌ వెర్షన్‌ను కలెక్టరేట్‌లో కలెక్టర్‌ తేజస్‌ నందలాల్‌ పవార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రచయిత వేణుగోపాల్‌ రెడ్డిని కలెక్టర్‌ అభినందించారు.

సూర్యాపేటటౌన్‌ : ఇంటర్‌ బోర్డు జాయింట్‌ సెక్రటరీ, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్పెషల్‌ ఆఫీసర్‌ ఎల్‌.భీమ్‌సింగ్‌ మంగళవారం కలెక్టర్‌ తేజస్‌ నందలాల్‌ పవార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. సూర్యాపేట జిల్లాలో ఇంటర్‌ విద్యకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఆయన వెంట డీఐఈఓ భాను నాయక్‌ ఉన్నారు.

చివ్వెంల : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో నిర్మించుకోవాలని కలెక్టర్‌ తేజస్‌ నందలాల్‌ పవార్‌ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జి.తిరుమలగిరిలో నిర్మిస్తున్న గ్రామానికి చెందిన పందిరి నవ్య ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి మాట్లాడారు. అనంతరం గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌, ప్రాథమిక పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ సంతోష్‌ కుమార్‌, ఎంఈఓ కళారాణి, హెచ్‌ఎం శైలజ పాల్గొన్నారు.

మదర్‌ థెరిస్సా జయంతి

చివ్వెంల: మదర్‌ థెరిస్సా జయంతి వేడుకలను మంగళవారం రామ్‌కోటి తండాలోని చార్లెట్‌ హోమ్‌ అనాథాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బెతెస్థ మినిస్ట్రీస్‌ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్‌ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మదర్‌ థెరిస్సా సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బిషప్‌ దుర్గం ప్రభాకర్‌, జాటోతు డేవిడ్‌ రాజ్‌, జలగం జేమ్స్‌, బొజ్జ ప్రశాంత్‌, జి.బాలాజీ, క్రిస్టోఫర్‌, మార్క్‌, కొండేటి లాజర్‌, రూబెన్‌, కిరణ్‌బాబు, శేఖర్‌ పాల్గొన్నారు.

విద్యార్థుల స్వీయ అభ్యాసనానికి టీఎల్‌ఎం దోహదం



సూర్యాపేట : బోధనోపకరణాల మేళాలో పాల్గొన్న ఉపాధ్యాయులు



అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో టీఎల్‌ఎం మేళాను తిలకిస్తున్న అధికారులు



తిరుమలగిరిలో టీఎల్‌ఎం మేళా..



నాగారం : జెడ్పీహెచ్‌ఎస్‌లో..



ఆత్మకూర్‌(ఎస్‌)లో..

నాగారం : విద్యార్థుల స్వీయ అభ్యాసనానికి బోధనోపకరణాలు (టీఎల్‌ఎం) ఎంతో దోహదపడుతాయని తహసీల్దార్‌ హరికిషోర్‌ శర్మ అన్నారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి వాసం ప్రభాకర్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాథమిక పాఠశాలల మండల స్థాయి టీఎల్‌ఎం మేళాను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.మారయ్య, మండల విద్యాధికారి వాసం ప్రభాకర్‌, కాంప్లెక్స్‌ హెచ్‌ఎంలు జ్ఞానేశ్వరచారి, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి, బుర్హానొద్దీన్‌, మోడల్‌ స్కూల్‌ ప్రిన్సిపాల్‌ చంద్రబాబు, కేజీబీవీ స్పెషల్‌ ఆఫీసర్‌ ఎండీ శిరీన్‌ పాల్గొన్నారు.

సూర్యాపేట : స్థానిక జిల్లా పరిషత్‌ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం సూర్యాపేట మండల స్థాయి బోధనోపకరణాల మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా పిల్లలమర్రి పాఠశాల హెచ్‌ఎం కస్తూరి శ్రీదేవి, అధ్యక్షులుగా ఎంఈఓ శేషగాని శ్రీనివాస గౌడ్‌, కో కన్వీనర్లుగా స్కూల్‌ కాంప్లెక్స్‌ ప్రధానోపాధ్యాయులు దైద పాపయ్య, విష్ణుదాస్యం యతిపతిరావు, కాంప్లెక్స్‌ హెచ్‌ఎంలు గోలి పద్మ, జెల్ల ప్రసాద్‌, జేగటి యాకయ్యలు వ్యవహరించారు. 200 మందికి పైగా ప్రదర్శనలను పరిశీలించి 10 మందిని గుర్తించినట్లు తెలిపారు. ఎంపికైన వారిలో ఉపాధ్యాయులు శ్రీధర్‌ గౌడ్‌, కృష్ణవేణి, నీరజలత, స్వాతి, అప్సరున్నీసా బేగం, నాగేశ్వరరావు, ఆనంద్‌, మహేష్‌, రేఖాదేవి ఉన్నారు.

తిరుమలగిరి : విద్యార్థులకు సులభమైన పద్ధతుల్లో బోధన చేయాలని తిరుమలగిరి తహసీల్దార్‌ హరిప్రసాద్‌ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం తిరుమలగిరి మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మండల స్థాయి టీచింగ్‌ లెర్నింగ్‌ మెటీరియల్‌ (టీఎల్‌ఎం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్‌ హరిప్రసాద్‌ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, దామెర శ్రీనివాస్‌, అశోక్‌రెడ్డి, అశోక్‌, ప్రభావతి, ఎల్లయ్య, భానుప్రియ పాల్గొన్నారు.

మద్దిరాల : టీచింగ్‌ లెర్నింగ్‌ మెటీరియల్‌తో విద్యార్థులకు పాఠంపై స్వీయ అవగాహన కలుగుతుందని ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి పాల్గొని మేళాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కట్ల రవికుమార్‌ పాల్గొన్నారు.

అర్వపల్లి : టీఎల్‌ఎం ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని మండల అధికారులు ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో టీఎల్‌ఎం మేళాను నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ బాషపాక శ్రీకాంత్‌, ఎంఈఓ బి.బాలునాయక్‌, ఎస్‌ఐ ఈట సైదులు, ఎంఎన్‌ఓ కుంభం ప్రభాకర్‌, హెచ్‌ఎం ఎం.విజయలక్ష్మి, న్యాయనిర్ణేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ (ఎస్‌) : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం టీచింగ్‌, లెర్నింగ్‌ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధారాసింగ్‌ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా సైన్స్‌, గణితం, భాషా పాఠ్యాంశాల బోధనలో ఉపయోగపడే పరికరాలు, డిజిటల్‌ టూల్స్‌ను ఈ ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌ఓ మురళీకృష్ణ, కాంప్లెక్స్‌ ఉపాధ్యాయులు శ్రవణ్‌కుమార్‌, వెంకటయ్య, జాన్‌, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్‌ : ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలతోపాటు వినూత్నమైన బోధన పద్ధతులను అవలంబించాలని మండల విద్యాధికారి రాములునాయక్‌, ఎస్‌ఐ నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన టీఎల్‌ఎం మేళాలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్‌ వంశీరాజ్‌, కాంప్లెక్స్‌ హెచ్‌ఎంలు శివయ్య, రాంమోహన్‌, వెంకన్న, సృజన్‌, యాదగిరి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్‌ : విద్యార్థులకు ఆచరణాత్మకంగా విద్యా బోధన చేయడానికి టీఎల్‌ఎం మేళా ఎంతో ఉపయోగపడుతుందని ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. మంగళవారం మండల రీసోర్స్‌ భవనంలో నిర్వహించిన టీఎల్‌ఎం మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్‌ అధికారి వస్రాంనాయక్‌, కాంప్లెక్స్‌ హెచ్‌ఎంలు మల్లారెడ్డి, అంజయ్య, డీఆర్పీలు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాలలో టీఎల్‌ఎం ప్రదర్శనశాల..



నూతనకల్‌లో..



పెన్‌పహాడ్‌లో..

సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు మంజూరు

పెన్‌పహాడ్‌ : రైతులకు సబ్సిడీపై అందించే వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఏఓ అనిల్‌కుమార్‌ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రైతులకు 40 నుంచి 50శాతం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మహిళ, చిన్న, సన్నకారు రైతులకు 50శాతం సబ్సిడీ, మిగతా రైతులకు 40శాతం సబ్సిడీపై పనిముట్లు అందిచనున్నట్లు తెలిపారు.

బులియన్‌ మర్చంట్‌ అసోసియేషన్‌ ఎన్నిక

సూర్యాపేట అర్బన్‌ : సూర్యాపేట బులియన్‌ మర్చంట్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడిగా శ్రీలక్ష్మీబాలాజీ జ్యువెలర్స్‌ అధినేత అంతటి విజయ్‌కుమార్‌ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు ప్రధాన కార్యదర్శిగా మన్యం సింహాద్రి, కోశాధికారిగా బోర్లే మధుసూదన్‌లను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పసునూరు వాసికి డాక్టరేట్‌

నాగారం : పసునూరు గ్రామానికి చెందిన మండడి వెంకటేష్‌రెడ్డి అర్థశాస్త్ర విభాగంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌లోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ పొందారు. కార్యక్రమంలో ఆచార్య కడిమి మధుబాబు, యూనివర్సిటీ వైస్‌ చాన్సలర్‌ ఆచార్య కంచర్ల గంగాధర్‌రావు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సురవరం సుధాకర్‌రెడ్డి సంతాప సభ

తిరుమలగిరి : మాజీ పార్లమెంట్‌ సభ్యుడు సురవరం సుధాకర్‌రెడ్డి సంతాప సభను మంగళవారం తిరుమలగిరిలో సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్లంల యాదగిరి, మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, మండల కార్యదర్శి ఫయాజ్‌, రాంప్రభు, ఎండీ ఎక్బాల్‌, ప్రవీణ్‌, శ్రీకాంత్‌, కిరణ్‌, మల్లయ్య, నర్సయ్య, వెంకన్న, రవి, పురుషోత్తం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశ్‌ముఖ్‌ కుటుంబానికి పరామర్శ

నూతనకల్‌ : ఎర్రపహాడ్‌ గ్రామానికి చెందిన దేశ్‌ముఖ్‌ జెన్నారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి ఇటీవల మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను పార్లమెంట్‌ సభ్యుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్‌ మంగళవారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జిల్లా మహిళా కాంగ్రెస్‌ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, లింగాల రామచంద్రు ఉన్నారు.

ఆశా కార్యకర్తల వినతి

అర్వపల్లి : జూలై నెల పారితోషకాన్ని వెంటనే చెల్లించాలని, ఈ నెల వేతనాన్ని కూడా ఆలస్యం చేయకుండా సకాలంలో ఇవ్వాలని కోరుతూ మండల ఆశా కార్యకర్తల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అర్వపల్లిలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడారు. తమకు ప్రభుత్వం రూ. 18 వేల ఫిక్స్‌డ్‌ వేతనం చెల్లించాలని, పీఎఫ్‌, ఈఎస్‌ఐ సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విలీన గ్రామాల్లో అభివృద్ధిపై శ్రద్ధ వహించాలి

చివ్వెంల : విలీన గ్రామాల్లోని ప్రజల సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. మంగళవారం మండలంలోని కుడకుడ గ్రామ ఆవాసం కోమటికుంటలో ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో పిండిగ నాగమణి, కంచుగట్ల శ్రీనివాస్‌, విజేత, భాగ్యమ్మ, ముత్తమ్మ, రేణుక, యశోద, పాపమ్మ, లక్ష్మమ్మ, ప్రభాకర్‌, గణేష్‌ పాల్గొన్నారు.

అంబేద్కర్‌ భవనం వినియోగంలోకి తేవాలి

తుంగతుర్తి : తుంగతుర్తిలో నిర్మించిన అంబేద్కర్‌ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. మంగళవారం సూర్యాపేటలో అదనపు కలెక్టర్‌ రాంబాబుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకుడు బొంకూరు నవీన్‌ తదితరులు పాల్గొన్నారు.